వ. తన భార్యగా నటించి సుఖంబుల ననుభవింప జొచ్చె; నంత
సక్రాంతియు సన్నిధంబున జేరి వచ్చి సత్రాంగణంబున నున్న
యాదేవదత్తుం గనుంగొనియుఁ గాంచియుం ధూమావరితత్వాము
దేహలింబ్లై యుండుట జేసి యాతఁడు గంధర్వుఁ డని తెలి
యనేరక యచ్చేఁ కిటికిసామున నీ వెవ్వండవని యడిగిన ముదు
గుబాయు నంత నాదేవదత్తుం డది విని నేనొక్క పాంథుండ
నని యల్లనఁ బ్రత్యుత్తర మిచ్చి యూరకుండె; నయ్యనంత
రంబున. 74

చ. చరచర నపార్వంతిపైకియుఁ జాటుగ నొప్పహ సత్రశాలికిన్
బొరఁబడి నోరి కేఁగుటయుఁ, జూచి పవిఁగా కిటు దీనివృత్తి మే
త్తెఱఁగున నుండునో యని సాదిం చెలిపోయుచు దేవదత్తుఁడున్
మాటుఁగుగ దాని వెంటఁ జనియె తానును మూడ గయుండెఁ దాన్

గీ. అంత నయ్యింతి సత్త్ర గేహాంతరమునఁ
దన నిమిత్తంబు మిత్రులఁ దత్తఱమున నొసఁగు
చున్న యొక మోటు మానిసియొద్ద కేఁగి
నిల్చె; వాఁడును గడు నల్క నిగుడఁ జూచి. 76

క. వెడవింటివాఁ డొనర్చెడు
గడబిడలకు నేఁ గలంగి గజిబిజినై యు
క్కడ నిట్లుండఁగ నీ విటు
లెడయఁగ నేలే? యటంచుఁ దన్నఁ దొడంగెన్. 77

వ. అంత. 78

శాశాంతికరుఁడు బాల్యంబందె విద్యార్థి
యై తన జనకు గేహంబు వెడలి
చనియె నెచ్చటికో యశస్విని! యోండ
పత్ని! యాలింపు తద్వార్త నన్ను

గీ. వివిధ యజ్ఞార్థ సంభృత విత్తభార
ధన్యుఁడగు యజ్ఞదత్తాభిధాను పుత్త్రుఁ
బరిణయం బయ్యె సత్కులప్రభవ ననుఁ
గడఁగి; పదపడి మఱికొంత కాలమునకు. 111

వ. మదీయభర్తృజనకుం డా యగ్నిదత్తుండు వృద్ధుండై నిజ
పత్నియుం దన్ననుగమింప లోకాంతరంబున కరిగె; నంత
నాభర్త గర్భవతి నైయున్న నన్నింట దిగవిడిచి తన జననీ
జనకులకుఁ బుణ్యలోకావాప్తిగాఁ దీర్థయాత్ర లొనరింపం
జని. 112

క. మనమున రవిలెడు జననీ
జనక వియోగవ్యథాగ్ని సంతాపమునన్
మన నేరక పరమ విర
క్తిని మెయి విడె నట సరస్వతీపూరమునన్. 113

ఆ.వె. అంత నతనివెంట నరిగిన సహాయూయి
వర్గ మరుగుదెంచి వజ్రిపాత
సదృశమైన యీ విషాదవృత్తాంతంబుఁ
దెలియఁజేసె రకట! దేవి! యపుడు. 114

తే. అగ్నిదేవునిఁ జొచ్చి నే ననుగమింపఁ
గడఁగితిని గాని, బంధువర్గంబు నన్ను
గర్భవతినౌట నిర్బంధకమ్ము చేసి
యుడిపి; రాభాగ్యమేని నా కొదవకుండ. 115

వ. పదంపడి నా తాపతివియోగదుఃఖానలంబు చల్లారకుండఁగనె
మఱ్ఱి వారం బైన యొక్క దస్యుసమూహంబుచే నస్మదీయ
నివాసం బగు నగ్రహారంబు కొల్లఁగొట్టంబడుటయు నే నట్టి
దందడియందు శీలభంగభయంబునం జేసి తత్క్షణంబ మఱి
ముువ్వురు బ్రాహ్మణస్త్రీలతోఁ గూడఁ గొంచెపాటి వస్త్రం
బులమాత్రము గైకొని సత్వరంబుగాఁ బలాయనం బొనర్చి.

ఆ.వె. తిరిగితిరిగి యాత్మదేశభంగంబున
కల్లమందు మిప్పులఁ దల్లడిలుచు
దూర మరిగి వారితో నట నొక నెలఁ
గడుపుకొంటిఁ గాయకష్ట మూని. 117

వ. అయ్యనంతరంబున :— 118

క. ధరణిజను లెల్ల వత్సే
శ్వరుఁడు నిరాధారదీనజనవితతికి స
చ్ఛరణం బని తెలుపఁగ విని
యరుదెంచితిఁ దత్సతీత్రయ సహిత నగుచున్. 119

ఆ.వె. దారినడుమ మాకు ధైర్యంబు శీలంబు
దక్క బత్తె మెదియుఁ బారసింప

స్మరసిన యంతన దేవి !

స్మరణమునకు వచ్చె నాకు నచ్చెర్వు మిటన్. 89

వ. అతం డేక శ్రీమునమును సార్థవాహునుతుండు; నాకుం బాణిగ్రహణంబొనర్చిన మహానుభావుండు; మఱియు నత్యంతాప్తుండైన సుహృద్వయస్యుండు; వసువిత్తాభిధానుండు.

క. అతండును నీవలెనే య

ద్భుత రూప వయః ప్రశస్తుం బోలుపొందును నం

చితభంగి భువన నయనా

మృత నిర్ఝరమో యనంగ వెలుంగును సుందేన్. 91

ఉ. మైత్రికి తావు: పానగరిమంబున కెల్ల: దయాంతాళికిన్

క్షేత్రము; ధైర్యలక్ష్మికి నికేతనః మనుసి చెప్పి నారిరు

బృత్తి నిశాలనేత్రి! యొకటన్ గాని వన్నె లేదు; తద్గుణ

కృత్తునిం జెట్టంబట్టుకృతపుణ్యయె భగ్రాసు నిలా ఫలంపంగన్!

క. కంకణభూషితనిజకర

పంకజ మానన్నెలాం దు పట్టిన నో యే

ణాంకముఖి! మీనాంకునిం

గింకరుంగాం జేయు దేమ్మనీ వేతి యులన్! 93

చ. కడ కొకమాట నే నొడువంగాం దలపోసితి బాలకిపు; మ

ప్పడునకు నీదు రూపనిభవం బిది యట్లి శుభాంగ సంగతిం

బడయుక యుండనేని సుమబాణుండు తీయుపిల్లుం బావులం

బడు బెడిదంపుంగోలలును బట్టన తప్పులమేమి! యక్కటా!

చ. శివుని వరప్రభావమునఁ జేసి జనించినయట్టి సుత్రామా
భవునకుఁ దత్కాలోచితవిభవంబుననే లభించువఁబోలు నీ
ధవళ విశాలనేత్ర యిది తథ్యము; కానియెడన్ మఱొక్కమా
నవునకు నిట్టిరూపవతి నాతిగఁ జిక్కునె యిద్ధరిత్రిలోన్. 133

వ. అని యంతయుఁ బ్రమోదించుచు నమ్ముదిత మామందిరంబునకుఁ దోడ్కొనిపోయి కడచిన యావృత్తాంతంబు నడిగి తెలిసికొని నామిత్రుండైన శబరాధిపుని సౌహార్ద్యంబు నెంతయుం బ్రశంసించుచు నాఁడు వేడుకలొక్క మహోత్సవంబు సేయించె; నంత నమ్ముకుతుకనక్షత్రపాలుఁడు మాపాటలీపుత్రదేశంబున సమస్తబంధువర్గంబు సన్నిధనే సత్కన్నియాం బాణిగ్రహణంబు చేసికొనుటయు నంత నత్యంతవైభవోపేతం బైన యత్యద్భుతమహోత్సవమునం గనుగొని:— 134

సీ. అకస్మికంబుగా నటనున్న మద్విధు
మఱి వాహానం బైన మదమృగేంద్ర
మచటికి వాల్గల్గు నరయుచుండఁగనె తి
ర్యగ్రూపమును విడిచి దివ్య
పురుషాకృతిం బొల్చి, యనుచుండి నుప్పొంగు
లిది యేమి ! యిది యేమి ! యేమి! యనుచుఁ
దిరుగుడువడుచుండ, దివ్యవస్త్రవిభూష
ణాలంకృతుం డయి యరుగుదెంచి

తే. కూర్మిమై మూఁపుపై నెత్తుకొని చరించు
చుంటిఁ; బిమ్మట నీశబరోత్తముని ప్ర
యత్నమునఁ జేసి యువ్వివాహాదిశుభము
లెట్టు లయ్యెనో యది నీవ యెఱుఁగుదుగద! 144

తే. తాన నేఁ బోయి వచ్చెదఁ; గల్గుఁగాత
భద్రములు మీకు!; నాదు శాప మది గడవఁ
గంటి; నని పల్కి తోడనే మింటి కెగసి
యరిగె నమ్మహానీయు విద్యాధరుండు. 145

వ. అంత నయ్యది కనుంగొని యత్యంతాశ్చర్యమగ్నమానసుం
డై మాతంగి నాకిట్టి శ్లాఘ్యంబైన సంబంధంబు చేకూరి
నందులకు మిక్కిలి ప్రహర్షించి స్వజనబాంధవసంఘంబు
లెల్ల నుల్లసిల్ల మహోన్నతమైన విందు గావించె నంతఃపురమునయందును.

తే. హితులకు దగు సన్మానము లిచ్చి యెంతొ
దృష్టిఁ గని యా నృపజ సుహృద్వర్గ
ములు యుదార చరిత్రంబు లెల్ల నెపుడు
దెలిసి నేర్చి? ననుచుఁ జమత్కృతి చెలంగ. 147

వ. ఆ శబరేశ్వరుని మహోదారచేష్టితంబులు మాటిమాటికిం
దలంచికొనుచు నెల్లవారు నతని నభినుతింపం దొడంగు
టయు నంత నయ్యుదంతంబు క్రమక్రమంబుగా నస్మన్మా
తాంతఃపురం బేఁగిన సుమతియుం జైన యాశబరేశ్వరుని
మా ... లెగిన యా నృపజన్మ పరిశీలయంబున కెంతయు

మ. సురలోకేశ్వరుఁడైన యింద్రుఁడు వశిష్ఠోత్తంభితాంఘ్రియుగ్మర
స్సురవర్గంబులు నైజశక్తి మహిమన్ సంభ్రాంతిముల్ గాఁగ నా
స్వర నిక్షిప్త సుధాఘటంబుఁ గొని చేతఃప్రీతిమై లంఘితాం
బరమార్గుండయి యేఁగె స్వర్గపురి దేవవ్రాతము ప్పొంగఁగాన్.

వ. అంత నవ్విషధరంబు లన్నియు నితాంత విషణ్ణహృదయంబు లై యయ్యెడ నొకవేళ నొకింత యమృతద్రవలేశం బేని చిక్కియుండదో యని తలంచి యక్కుశాస్తరణంబు నాకం దొడంగ; నక్కుశంబుల వాఁడి నాలుకలు చీలిక లగుటం జేసి వానికి వ్యర్థంబుగా ద్విజిహ్వత్వంబు మాత్రము సిద్ధించె. 199

ఆ.వె. అధికలోభచిత్తులై యోసమయు చేష్ట
పనులు సేయఁదొడఁగరు జనులు కాన
నరసి మూఁడ నొక్క యుపహాస్యతయె కాక
వేఱె యొక ఫలంబు గూరునొక్కొ. 200

వ. ఇవ్విధంబున నమృతభాండాపహరణంబు లైన యనంతరంబునఁ దదీయ వైరియగు తార్క్ష్యుండు హరివనంబులంబునం జేసి శేష తేవనంబుఁ బట్టి భక్షింపం దొడంగ; నప్పు డంతయ యప్పాతంబునం జేసి పాతాళభువనంబున రాజిలు నిలయంబు భయాతిరేకంబునం గలంగి నిర్జీవం బగుచుండెఁ బన్నగగర్భంబులు విచ్ఛిన్నంబులై పరిభ్రష్టంబులుగాఁ జాగె; నాగసమూహంబు నలుగుండువడి నశింపఁ గడంగె; నిత్తెఱంగున భోగిభువనంబెల్ల విప్లవభవనంబై యుండం గనుంగొని భుజగేశ్వరుండగు

